సంపుటి : 15
సంచిక : 3
జూన్ : 2015

రచన ఇంటింటిపత్రిక

273

పేజీలు : 100
వెల : ` 30/-

ముఖచిత్రం :: అతివ అలంకరణ :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

బాపు ఉత్తర రచన

పేజీలు : 2 ; 75 – 99

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 273
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
– వసుంధర 27

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 11
అంకుశం – వి. రామలక్ష్మి 60
అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 71

## కథలు

పాకాలవారి పోపుల పెట్టె
– ఇంద్రగంటి జానకీబాల 35
నేడే విడుదల
– సీతాసత్య 40
ప్రేమ 30 X
– శ్రీఉదయిని 45
టార్గెట్
– పొన్నాడ సత్యప్రకాశరావు 52
కథాపీఠం కథ ... ఏది నువద్ది?
– నల్ల భూమయ్య 56

వచ్చే ప్రత్యేక సంచికలో..........

బాపు ఉత్తర రచన :: ఎనిమిదవ భాగము

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**ఇ**టీవలి కాలంలో మన తెలుగు రాష్ట్రాల పాలకులు రకరకాల కారణాలతో/సందర్భాలలో ఆకస్మికంగా క్షతగాత్రులైనవారికీ, మృత్యువాత పడినవారి బంధువులకీ లక్ష రూపాయలకు తగ్గకుండా ఇస్తున్నారు... చివరికి వడదెబ్బకి సహజంగా చనిపోయిన వందలమందికీ విశాల హృదయంతో ఆర్థిక సాయం అందజేస్తున్నారు. అలా అందుకున్న వారు సంతోషిస్తున్నారు. ఇచ్చిన వారూ ఆయా సామాజిక వర్గాల నుంచి రాబోయే ఎన్నికల్లో లబ్ధి కలుగుతుందని విశ్వసిస్తూ ప్రజా పన్ను ధనాన్ని నిరంతరం పందేరం చేస్తూ సంతోషిస్తున్నారు. ప్రజా పన్ను ధనాన్ని కాకుండా తమ రాజకీయ పార్టీ ఫండ్ నుంచి అలాంటి ఆర్థిక సేవా కార్యక్రమాలు చేస్తే ప్రజలందరూ నిండు మనసుతో హర్షిస్తారు.

**ఆంధ్రజ్యోతి**

హైదరాబాద్ । ఆదివారం 1 మార్చి 2015

**ఆస్తి ఇవ్వలేదని తల్లిదండ్రులకు నిప్పు**

ధర్మవరం, ఫిబ్రవరి 28: అనంతపురం జిల్లా ధర్మవరంలో ఆస్తి కోసం తల్లిదండ్రులపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు ఓ కసాయి కొడుకు. 'మిమ్మల్ని నేనే పోషిస్తున్నా... ఆస్తి కొడుకులందరికీ పంచుతానంటావా...మీ అంతుచూస్తా' అంటూ శనివారం కిరోసిన్ పోసి నిప్పంటించాడు. ధర్మవరానికి చెందిన దంపతులు ఫాతిమా, బుడేన్‌సాబ్‌లకు ముగ్గురు కుమారులు. రెండో కుమారుడు షబ్బీర్‌బాషా వద్ద తల్లిదండ్రులు ఉంటున్నారు. తమ పేరిట ఉన్న రెండిళ్లను తమ కుమారులైన ముగ్గురికి సమానంగా పంచడానికి నిర్ణయించారు. దీంతో పదేళ్లుగా మీ బాగోగులు చూస్తున్నా ఆస్తి మొత్తం నాకే ఇవ్వాలంటూ షబ్బీర్‌బాషా ఛీంకరించాడు. అయినా తమకు కుమారులందరూ సమానమే అన్న తల్లిదండ్రులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రగాయాలపాలైన వృద్ధులు అనంతపురం ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

పైనున్న వార్తలో ఆ ముసలి తల్లిదండ్రులు తమ సంతానానికి సమ న్యాయం చేద్దామనుకోవడమే వారు చేసిన పెద్ద తప్పు! వారు చనిపోలేదు కాబట్టి పాలకులు తమ దయాదృష్టిని ఆ ముసలి తల్లిదండ్రుల మీద ప్రసరింపజేయలేదు. అదేగాని వారు చనిపోయి ఉండి ఉంటే ఆ కుటుంబానికి కూడా లక్ష రూపాయలకు తగ్గకుండా ఆర్థిక సాయం అందించి ఉండేవారేమో!

అప్పుడు ఆ డబ్బు కోసం ఆ ముగ్గురు అన్నదమ్ములూ కోర్టు కెక్కేవారేమో! లేదంటే కొట్టుకు చచ్చేవారేమో!... ఎవరికి తెలుసు!?

**273**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## “మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???”

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే ‘రచన’ సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును ‘రచన’ భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే  కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**‘రచన’ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ‘రచన’ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట ‘రచన’ అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

**- Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

273 (జూన్, 2015) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి ‘మోపెడు’తో సరిపెట్టుకోదు - ‘విమాన’మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ ‘ఐడి’లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి)

(శ్రీధర్)

రేఖాచిత్రం



## పదహారేళ్ళ వయసు

కొన్నిసార్లు వలపుతలపుల పైరగాలుల్ని మోసుకొస్తుంది.
మరికొన్నిసార్లు నిరాశల వడగాలుల్ని విసిరేస్తుంది!
కొన్నిసార్లు మధురోహల వెన్నెల సీమల్ని ఆవిష్కరిస్తుంది.
మరికొన్ని సార్లు చేదుకలల వాడల్లోకి లాక్కెళ్తుంది!
కొన్నిసార్లు కౌగిళ్ళ నిండా రంగుల కలల్ని నింపుతుంది
మరికొన్ని సార్లు కనుచూపుమేరా విషాదగీతాల్ని
వినిపిస్తుంది!
కొన్నిసార్లు చేరువైన ప్రతిహృదయం తనదేననిపిస్తుంది.
మరికొన్నిసార్లు తనదైన ప్రతిదీ జారిపోతోందనిపిస్తుంది!
ఈ పదహారేళ్ళ వయసు.. ఓ అగ్గిపుల్ల లాంటిది...
ఒక్కోసారి వెలుగులు విరజిమ్ముతుంది.
మరోసారి జ్వాలలు రగిలిస్తుంది..!!

*(మార్చి 2000)*

# నేడే విడుదల

"హలో... ఎవ్రీబడీ! 'కాళ్ళు లాగమంటావా? పీక నొక్కమంటావా?' సినిమా రేపు నాలుగు వేల థియేటర్లలో విడుదల కాబోతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు విచ్చేసిన మీ అందరికీ స్వాగతం, సుస్వాగతం" అన్నాడు వ్యాఖ్యాత భట్రాజు.

అతడు 'బాకా' టీవీ ఛానల్‌లో ఎంతో పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న ఏంకర్. అప్పుడప్పుడూ సినిమా ఫంక్షన్ లకు కూడా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుంటాడు.

ముందురోజు పీకల దాకా మందుకొట్టి హేంగోవర్‌తో ఆ కార్యక్రమానికి విచ్చేసిన హీరో సుధీర్, రాత్రంతా ఓవర్‌టైమ్ చేయడంవల్ల నిద్రలేమితో బాధపడుతోన్న హీరోయిన్ మోహనాంగీ, కీళ్ళనొప్పుల్తో వచ్చిన వృద్ధ నటుడూ, ఒకప్పటి హీరో అల్పసంతోషీ, నిర్మాత సుబ్బా రాయుడి మీది కడుపుమంటతో వచ్చిన నిర్మాత సింహా చలం. ఇంకా అనేకానేక దైహిక మరియు మానసిక బాధల్తో ఆ కార్యక్రమానికి విచ్చేసిన వాళ్ళందరూ తమను వేదిక మీదకు ఎప్పుడు పిలుస్తారా... ఆ చెప్పే నాలుగు ముక్కలూ ఏవో చెప్పేసి ఎంత త్వరగా ఇంటికి పోదామా? అని తమ ముందు పరచిన ఆకుల్లో ఎప్పుడు వడ్డిస్తారా అని అన్నసంత ర్పణ కోసం వచ్చిన ముష్టివాళ్లలా ఎదురు చూడసాగారు.

వాళ్ళ ఆలోచనల్లో వాళ్ళుండగా వ్యాఖ్యాత భట్రాజు కొన సాగించాడు.

"ఎవరి మొహం కనీకనబడగానే జనం ఆగకుండా పడీపడీ నవ్వుతారో, ఎవరి గొంతు వింటే గుక్కపట్టి ఏడు స్తున్న పసిపిల్లలు హఠాత్తుగా ఏడుపు ఆపేస్తారో, ఎవరి అభినయనం చూస్తే, జనం పొట్టచెక్కలయేటట్టు ఆగకుండా నవ్వుతరో... ఆ అద్భుతమైన వ్యక్తి శ్రీశ్రీశ్రీ తింగరబాబు గారిని వేదిక మీదకు ఆహ్వానిస్తూ నాలుగు మాటలు చెప్ప మని కోరుతున్నాను"

ఫస్ట్ ఛాన్స్ తనకే వచ్చినందుకు సదరు తింగరబాబు పొంగిపోతూ చకచకా వేదిక మెట్లెక్కి అర ఎకరం వైశాల్యం ఉన్న ఆ వేదిక మీద ఇరవై పిల్లిమొగ్గలు వేసి భట్రాజు చేతిలోంచి మైక్ అందుకున్నాడు.

"సభకు నమస్కారం! నిర్మాత సుబ్బారాయుడిగారి గురించి చెప్పాలంటే... 'నేనూ ఆయనా సినీరంగానికి వచ్చిన కొత్తలో 'ఇరానీ హోటల్'లో కప్పులు కడిగాం, చికెన్ షాపులో కోళ్ళకు ఈకలు పీకాం, సిగరెట్లు కొనుక్కుందుకు డబ్బులు లేక... రోడ్డ మీది సిగరెట్ పీకలు ఏరుకుని కాల్చాం ....' అని అంటాననుకున్నారు కదూ! అనను...! చస్తే అలా అనను!

"హ్వాహ్వాహ్వా..... ఉత్తుత్తినే అలా అన్నానన్నమాట! సుబ్బారాయుడుగారు మన సినీజగత్తు మెచ్చుకోదగిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మనిషి. అటువంటి మనిషి నూటికో, కోటికో ఒకరు కూడా ఉండరు.

"అటువంటి శ్రీ సుబ్బారాయుడుగారు నాకు ఫోన్ చేసి నన్ను తన సినిమాలో నటించమని అడగ్గానే, 'అందులో నాకెన్ని సీన్స్ ఉన్నాయి సార్!' అని నేనడగలేదు. వారు తీయబోయే సినిమాలో హీరో, హీరోయిన్స్ ఎవరని కూడా అడగలేదు. అసలా సినిమా షూటింగ్ ఎప్పుడు జరిగిందో, ఎలా జరిగిందో కూడా నాకు తెలియదు.

"ఈరోజు మళ్ళీ ఈ సినిమా విడుదల ఉత్సవానికి పిలిచి నపుడు మాత్రం అర్థం అయింది, సినిమా పూర్తయిందని – నన్ను అంత బాగా చూసుకున్నారాయన. నన్నే కాదు షూటింగ్ జరిగినంతకాలమూ ఈ సినిమాతో సంబంధం ఉన్న ప్రతి వ్యక్తినీ అంతే ప్రేమగా తన కుటుంబంలోని వ్యక్తిలా చూసుకున్నారాయన.

"ఈ సినిమా ఘనవిజయం సాధించాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తలక్రిందులుగా నడుస్తూనే వేదిక మీది నుంచి దిగిపోయాడు తింగరబాబు.

తర్వాత భట్రాజు అభ్యర్ధన మేరకు ఆరు వందల సిని మాల్లో హీరోగా నటించిన వృద్ధ హీరో అల్పసంతోషి వేదిక మీదకు ఎక్కి మైక్ అందుకున్నాడు, అడుగు తీసి అడుగు వేసినప్పుడల్లా మోకాళ్ళ మీద చేతులు వేసి నడుస్తూ.

"నాలుగో ఏట మొహానికి రంగువేసుకున్న నేను ఈరోజు

వరకూ ఇంకా రంగువేసుకుంటూ ఉన్నానంటే అందుకు కారకులు సుబ్బారాయుడిగారి వంటి మంచి మనసున్న నిర్మాతలే!

"ఇటీవల వస్తోన్న సినిమాలు చూడడం మానేసి, ఎఫ్. టీవీ, ఎమ్.టీవీ ప్రోగ్రాములు మాత్రమే చూస్తూ కాలక్షేపం చేస్తోన్న నన్ను తన సినిమాలో గుడి ముందు అడుక్కునే బిచ్చగాడి పాత్రలో నటించమని ఆయన కోరినప్పుడు నేను మొదట్లో ఆశ్చర్యపోయాను.

"కానీ ఒకే ఒక దృశ్యంలో కనిపించే ఆ పాత్ర, సినిమా తొలి రీల్లోనే ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న హీరోయిన్ మనసు మార్చి తర్వాత రెండున్నర గంటలసేపు నడిచే సినిమాలో హీరోతో కలిసి ఆస్ట్రేలియా నుంచిఅలాస్కా వరకు రోడ్ల పక్కనా, షాపుల ముందూ గంతులేయడానికి స్ఫూర్తి అవుతుందని తెలిసి ఎంతో సంతోషంగా ఒప్పుకున్నాను.

"ఎందుకంటే... మొదటి రీల్లో నేను 'ఆత్మహత్య మహా పాపం!' అని హీరోయిన్‌కు హితబోధ చేసి ఉండకపోతే, జీవితం ఎంత గొప్పదో, జీవించి ఉంటే ఎన్ని దేశాల్లో ఎన్నిరకాల గంతులెయ్యవచ్చో ఆమెకూ, ఆమె గంతులు చూసి మురిసిపోయే ప్రేక్షకులకూ తెలిసే అవకాశం లేదు కదా!

"కనుక సినిమా గొప్ప మలుపు తిప్పే పాత్రను చిన్నదైనా, నాకు ఇచ్చినందుకు శ్రీ సుబ్బారాయుడికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను" అన్నాడు అల్పసంతోషి.

తర్వాతి అవకాశం సాటి నిర్మాత సింహాచలంకు వచ్చింది.

"సుబ్బారాయుడూ నేనూ ఒకే ఊరివాళ్ళం. వాళ్ళ నాన్న, మా నాన్నను 'ఏరా' అంటే... మా నాన్న వాళ్ళ నాన్నను 'ఒరే!' అనేవాడు. మా ఇద్దరి స్నేహం మా నాన్నల స్నేహం కంటే గొప్పది. నేను అయిదో తరగతిలో చదువాపేస్తే వాడు ఆరో తరగతిలో చేరి ఒక్కరోజు స్కూల్‌కు వెళ్ళి తర్వాత మానేశాడు.

"మా నాన్న జేబులోంచి నేను పది రూపాయలు కొట్టేస్తే, వాళ్ళ నాన్న జేబులోంచి వాడు కనీసం పదకొండు రూపాయలైనా కొట్టేసేవాడు. నేను ఇరవై సినిమాలు తీస్తే వాడు ఇరవై ఒక్క సినిమాలు తీశాడు. పదహారుమంది కొత్త కుర్రాళ్ళకు నేను హీరోలుగా అవకాశం ఇస్తే, వాడు డబ్బులు తీసుకోకుండా కేవలం హోటల్ రూమ్‌లో టెస్ట్ చేసి పద్ధెనిమిదిమంది కొత్త అమ్మాయిల్ని హీరోయిన్స్‌గా ఇంట్రడ్యూస్ చేశాడు.

"ఓ మాదిరిగా సంగీతం వాయించే పదిమంది కుర్రాళ్ళకు నేను సంగీత దర్శకులుగా అవకాశం ఇస్తే, వాడు గుడి మెట్ల మీద కీర్తనలు పాడే ముష్టివాళ్ళకూ, రైళ్ళలో కంజీరా వాయిస్తూ పాట పాడే వాళ్ళకూ, బాత్‌రూమ్‌ల్లో కూనిరాగాలు తీసేవాళ్ళకూ... పిలిచి మరీ తన సినిమాల్లో పాటలు పాడే ఛాన్స్ ఇచ్చాడు.

"ఇలా... ఏవిధంగా చూసుకున్నా సుబ్బారాయుడు నా కంటే ఎప్పుడూ ఒక మెట్టు పైనే ఉంటూ వచ్చాడు. కనుక అతడి స్నేహితుడిగా, శ్రేయోభిలాషిగా ఈ సినిమా భారీ విజయం నమోదు చేయాలని కోరుకుంటున్నాను" అని వేదిక దిగిపోయాడు సింహాచలం.

తర్వాతి వంతు ఆ సినిమాలోని కేరక్టర్ నటుడు కామేశ్వర్రావుకొచ్చింది.

"సాధారణంగా హీరోయిన్‌లకు దగ్గరగా ఉండే అవకాశమూ, వాళ్ళతో తైతక్కలాడే మహద్భాగ్యమూ, వాళ్ళను గట్టిగా హత్తుకునే అదృష్టమూ హీరోలకే ఉంటుంది.

"అన్న పాత్రధారో, తండ్రి పాత్రధారో అయితే అప్పుడప్పుడు మరీ విషాద సన్నివేశాల్లో అరుదుగా దగ్గరకు తీసుకునే అవకాశం దక్కొచ్చు,

"కానీ... సీరియస్ పాత్రలువేసే నాలాంటి కేరక్టర్ నటులకు సాధారణంగా హీరోయిన్స్‌కు కనీసం మూడడుగులు దూరం ఉండే సన్నివేశాలే తప్ప, సన్నిహితంగా మెలిగే సందర్భాలు రావు.

"కానీ... ఒక కేరక్టర్ నటుణ్ణయిన నాకు ఒక డ్రీమ్ సీక్వెన్స్ పెట్టి ఆ డ్రీమ్‌లో న్యూజిలాండ్‌లోని ఒక డెయిరీ ఫారంలో జెర్సీ ఆవుల మధ్య హీరోయిన్‌తో కలిసి డాన్స్ చేసే మహత్తర అవకాశం కల్పించారు శ్రీ సుబ్బారాయుడు గారు.

"వారికి వేనవేల కృతజ్ఞతలు! ఈ సినిమా చలనచిత్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోవాలని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సెలవ్!" అని ఆనందాశ్రువులు బొటబొటా కారుస్తూ వేదిక దిగిపోయాడు కామేశ్వర్రావు.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

సీతాసత్య

# త్వరలో ప్రారంభం!
# సరికొత్త
# సీరియల్ నవల
# రాణీగారి కూతురు
# అనూహ్య పెళ్లి
## రచన : సలీమ్


**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :........................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.......................................................................

........................................................................................

........................................................................................

........................................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

273

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : .........................................................................



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020